ప్రజాశక్తి

శుక్రవారం 25 అక్టోబర్ 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

చెంచు గూడేలకు మహర్దశ..!

- పిఎం జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ కింద ఎంపిక
- మౌలిక వసతుల కల్పనకు చర్యలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గిరిజన గూడేలు నేటికీ అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. సరైన రహదారులు లేవు. వైద్య, సౌకర్యాలు కూడా కరువే. విద్యుత్ సౌకర్యం అసలే లేదు. పక్కా గహాల సంగతి సరేసరి. మంచినీటి సౌకర్యం అంతంత మాత్రమే. వ్యాధులు వస్తే ఆసుపత్రికి తరలించేందుకు డోలి కష్టాలు తప్పవు. విష, కూర జంతువుల నుంచి ప్రమాదం. పూట గడవడం గగనమే. ఎక్కువ మందికి అటవీ ఫలసాయమే ఆధారం. నిత్యం అనేక సమస్యల నడుమ సతమతమవుతున్న చెంచు గిరిజనుల గూడేల్లో పిఎం జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ కింద అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద రాష్ట్రంలో 878 గ్రామాలు ఎంపికయ్యాయి. జిల్లాలో 16 గ్రామాలు ఉన్నాయి.

జిల్లాలో ఎంపికైన గ్రామాలివే..

యర్రగొండపాలెం మండల పరిధిలోని యర్రగొండపాలెం, పాలుట్ల, అల్లిపాలెం, గుట్టలచెరువు, వెంకటాద్రిపాలెం, మిల్లంపల్లి, దద్దనాల, అమానుగుడిపాడు, గుర్రపుశాల, గోళ్లవిడిపి, పెద్దదోర్నాల మండలంలోని తుమ్మలబైలు, చింతల, నల్లగుంట్ల గూడెం, చిలకచెర్ల గూడెం, పుల్లలచెరువు మండలంలోని మురికిమళ్లపెంట, గారపెంట గూడేలు పిఎం జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ కింద ఎంపికయ్యాయి.

చేపట్టే పనులు ఇవే..

పిఎం జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ పథకం కింద ఎంపికైన గ్రామాల్లో అనుసంధాన రహదారులు, అంతర్గత సిమెంట్ రోడ్లు నిర్మిస్తారు. రక్షిత నీరు అందిస్తారు. సౌర విద్యుత్తు, వైద్య సౌకర్యాలు కల్పిస్తారు. పక్కా గహాల నిర్మాణం చేపడతారు.



పాలుట్ల చెంచు గూడెం వ్యూ

గ్యాస్ కనెక్షన్లు, టెలిఫోన్, పాఠశాల, వసతి గహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. మహిళలు, యువతకు స్వయం ఉపాధిపై శిక్షణ ఇస్తారు.

కేంద్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

చెవుల అంజయ్య, మాజీ సర్పంచి, వెంకటాద్రిపాలెం



ఇప్పటి వరకూ ఏ ప్రధానమంత్రి చెంచు గిరిజనుల గురించి అలోచన చేయలేదు. ప్రస్తుత భారత ప్రధాని నరేంద్ర మోడీ చెంచు గిరిజనుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. సిఎం జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ పథకం ప్రవేశ పెట్టారు. ఆ పథకంలో వెంకటాద్రిపాలెం ఎంపిక చేయడం సంతోషంగా ఉంది. ఈ పథకం ద్వారా గ్రామ రూపు రేఖలు మారనున్నాయి.

ప్రస్తుతానికి.. పండుగ పనులే..

- శంకుస్థాపనల్లో మంత్రులు. ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన పల్లెపండుగ పనులు గ్రామాల్లో పాలక పక్షనేతలకు కొంత ఊరట కలిగించాయి. ఐదేళ్లూ రోడ్లకు తట్టమట్టి కూడా వేయని పరిస్థితుల్లో గ్రామాల్లో కనీస మౌళిక సదుపాయాలు అధ్వానంగా మారాయి. ఎన్నికలకు ముందు ఈ పరిస్థితిని తూర్పారబట్టిన తెలుగుదేశం నేతలు అధికారంలోకి వచ్చాక గ్రామాలకు ఏదో ఒకటి చేయాలనే తలంపుతో ఉన్నారు. తాజాగా పల్లెపండుగ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమాన్ని చేపట్టింది. ఈనెల 20 వరకూ వారోత్స వాలుగా నిర్వహించారు. మంత్రులు ,ఎమ్మెల్యేలు గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపనలు చేశారు. గ్రామాల్లో తిరగడానికి ఇదొకరకంగా ఉపకరించింది. అన్ని నియోజకవర్గాల్లో పనులు మంజూరు చేశారు. గ్రామాల వారీగా మంజూరు చేసిన పనులకు మంత్రులు, ఎమ్మెల్యేలు శంకుస్థాపనలు చేశారు. ఇపుడు వాటిని చేపట్టాల్సి ఉంది. మంత్రులు డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ నియోజక వర్గాల్లో పర్యటించి ఈ కార్యమంపై పెద్దఎత్తున ప్రచారం కూడా చేశారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అంతేకాకుండా గత ప్రభుత్వ హయాంలో గ్రామాలను నిర్లక్ష్యం చేశారని విమర్శలూ ప్రతి గ్రామంలోనూ ఈ సందర్భంగా చేస్తున్నారు. ఏదేమైనా నియోజకవర్గాల్లో ఏదో రకంగా ప్రస్తుతం పనుల చేపట్టారు. గ్రామస్థాయి నేతలకూ పనులు అప్పగిస్తున్నారు. ఎన్నికల తర్వాత మళ్లీ ఏదో తరహా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల్లోకి వెళ్లడానికి దోహదపడింది. నియోజకవర్గాల వారీగా చూస్తే కొండపిలో 87 సిమెంట్ రోడ్లకు రూ.16.54 కోట్లు, మార్కాపురంలో 75 సిమెంట్ రోడ్లకు రూ.12.40 కోట్లు, మురుగు కాలువలకు రూ.2.60 కోట్లు, కనిగిరి ▶ 2లో



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి (ఫైల్)

ఎరువులు సిద్ధం చేయండి

జిల్లా లెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులు కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్‌లో వ్యవసాయ, ఉద్యాన శాఖ మార్క్ ఫెడ్, ఎపిఎంఐపి శాఖల అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎ ప్రాంతంలో ఎంత విస్తీర్ణంలో ఏ పంట వేశారు, అందుకు అవసరమైన ఎరువుల డిమాండ్ ఎంత, మార్క్ ఫెడ్ నుంచి జిల్లాకు ఎంత సరఫరా అవుతుందో ప్రతి రోజూ నివేదిక సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం ఎరువుల కొరత లేదని, రైతులకు అవసరమైన ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్‌కు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు వివరించారు. ఎరువుల డిమాండ్, సప్లై ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా ఎరువులను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని కలెక్టర్, వ్యవసాయ, మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉద్యానవన పంటలు ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటలకు సంబంధించి కూడా సంబంధిత రైతులకు ఎరువుల కొరత లేకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గోపీచంద్, ఎపిఎంఐపి పీడీ పివి.రమణ, మార్క్ ఫెడ్ డిఎం హరి కష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతల భేటీ

- మంత్రి గొట్టిపాటి రవికుమార్ నేతృత్వంలో సమావేశం
- జిల్లాలోని ప్రధాన సమస్యలపై సుదీర్ఘ చర్చ
- 29న వెలిగొండ ప్రాజెక్టు సందర్శనకు ఇరిగేషన్ శాఖ మంత్రి
- నామినేటెడ్ పదవులిచ్చిన సిఎంకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు గురువారం భేటీ అయ్యారు. విజయవాడలోని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో వారంతా సమావేశమయ్యారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నేతృత్వంలో జిల్లాలోని ప్రధాన సమస్యల పరిష్కారంపై మంత్రి డాక్టర్ డోలాశ్రీబాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు సుదీర్ఘంగా చర్చించారు. ప్రకాశం జిల్లాకు చెందిన దామచర్ల సత్య నారాయణ, డాక్టర్ నూకసాని బాలాజీ, పిల్లి మాణిక్యాలరావు, లంకా దినకర్‌కు రాష్ట్రస్థాయిలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లుగా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సమావేశం కతజ్ఞతలు తెలియజేసింది. వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లుగా నియమితులైన వారికి అభినందనలు తెలియజేశారు. ఈనెల 29న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెలిగొండ ప్రాజెక్టును సందర్శించి పురోగతి పనులపై చర్చించాలని నిర్ణయించారు. గుండ్లకమ్మ, ఇతర నీటిపారుదల ప్రాజెక్టులపై చర్చించాలని సమావేశంలో నిర్ణయించారు. సాగునీటి సంఘాలు, సహకార పరపతి సంఘాలకు ఎన్నికలలో గెలుపు అవకాశాలపై చర్చించారు. ఎన్నికలను కచ్చితంగా గెలిచేందుకు అందరూ కృషి చేయాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవిరాంజనేయ స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల ▶ 2లో



సమావేశంలో పాల్గొన్న మంత్రులు,ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు

ప్రస్తుతానికి... పల్లె పండుగ పనులే..

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గంలో 59 సిసి రోడ్లకు రూ.14 కోట్లు, వైపాలెంలో రూ.136 సిసి రోడ్లకు రూ.15 కోట్లు, దర్శిలో 203 సిసి రోడ్లకు రూ.14.70 కోట్లు, ఒంగోలులో 360 సిసి రోడ్లకు రూ.14.40 కోట్లు, గిద్దలూరు నియోజకవర్గంలో 107 సిసి రోడ్లకు రూ.14.90 కోట్లు, సంతనూతలపాడు నియోజకవర్గంలో 99 సిసి రోడ్లకు 15.55 కోట్లు, 30 డ్రైనేజీలకు రూ.4.65 కోట్లు మంజూరు చేశారు. ఆగస్టులో 729 గ్రామ పంచాయతీల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. చేపట్టాల్సిన పనులకు ఆమోదం కూడా తెలిపారు. నిధులు లభ్యత ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం తొలివిడతగా పనులు చేపట్టేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. పల్లెపండుగ కార్యక్రమంలో 1,168 పనులకు శంకుస్థాపనలు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో శంకుస్థాపనలు చేశారు. వీటికి గానూ రూ.126.19 కోట్లు నిధులు మంజూరయ్యాయి. జనవరి నెలాఖరు కల్లా ఈ పనులను పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు నిర్దేశం చేసింది. ఇక భారీగా నిధులు అవసరమైన వాటిని కొద్దికాలం పక్కన బెట్టినట్లే. వెలిగొండ నిర్వాసితులకు పునరా వాసం, ప్యాకేజీలతోపాటు ఇరిగేషన్ పనులు, భారీ పథకాలు, దొనకొండ, కనిగిరి సెజ్‌లు, సోలార్‌ప్రాజెక్టులు, రహదారులు విస్తరణ వంటివి ఇప్పట్లో ముందుకు సాగేలా కనిపించడం లేదు. ఎందుకంటే కోట్లలో నిధులు కావాల్సి ఉంది.

ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతల భేటీ

(మొదటిపేజీ తరువాయి)

అశోక్‌రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రతినిధి బెజవాడ సురేష్ రెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్ పాల్గొన్నారు.



దుకాణాన్ని సీజ్ చేస్తున్న దృశ్యం

బుజిలింగేశ్వర దేవాలయంలో దుకాణాల సీజ్

ప్రజాశక్తి-పామూరు

పామూరు పట్టణంలోని బుజి లింగేశ్వర దేవాలయంలోని దుకాణాలను అధికారులు గురువారం సీజ్ చేశారు. ఆ దేవస్థానానికి సంబంధించిన పట్టణ నడిబొడ్డులో ఉన్న విలువైన ఆస్తితో పాటు 12 షాపులు ఉన్నాయి. ఆ షాపుల యజమానులు కొన్ని సంవత్సరాల నుంచి ఆలయానికి బాడుగలు కట్టటం లేదు. సంబంధిత అధికారులు ఎన్నిసార్లు అడిగినా కట్టనందున గురువారం ఎండోమెంట్ జిల్లా అధికారులు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎం పానకాలరావు ఆధ్వర్యంలో 11 షాపులకు సీల్ వేశారు. ఒక షాపు కోర్టులో ఉన్నందున ఆ షాప్‌కు సీల్ వేయలేదని అధికారులు తెలిపారు. ఉద్రిక్త వాతావరణంలో షాపులకు సీలు వేశారు. ఇరు వర్గాల మధ్య ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా ఎస్‌ఐ కిషోర్‌బాబు, వారి సిబ్బందితో జిల్లా అధికారులకు సహకరించారు. కమిషనర్ వెంట దేవస్థాన కార్యనిర్వహణ అధికారి శ్రీ గిరిరాజ్, నరసింహబాబు, స్థానికులు పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలు పొందిన విద్యార్థులతో సిబ్బంది

విద్యార్థి దశలో కృషితోనే ఉన్నత స్థానం

ప్రజాశక్తి-పామూరు

విద్యార్థి దశలో కష్టపడి చదువుకున్న విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలు పొందుతారని కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ సజన అన్నారు. గురువారం పామూరు కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గత సంవత్సరం మార్చి నెలలో నిర్వహించిన పబ్లిక్ పరీక్షలలో పదో తరగతి, ఇంటర్ మొదటి, రెండో సంవత్సరాలలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రామ్‌భూపాల్‌రెడ్డి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తోడ్పాటునందిస్తున్న మార్కాపురం రాంభూపాల్‌రెడ్డి అభినందనీయులని ప్రిన్సిపాల్ సజన అన్నారు. కార్యక్రమానంతరం కెజిబివి సిబ్బంది మార్కాపురం రాంభూపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



శ్మశానంలో నీటిని తొలగిస్తున్న టీడీపి నాయకులు

శ్మశానవాటికలో వర్షపునీరు తొలగింపు

ప్రజాశక్తి-సిఎస్ పురం

ఇటీవల కురిసిన వర్షాలకు సిఎస్ పురంలోని శ్మశాన వాటికలో వర్షపు నీరు చేరి బురద గుంటగా మారింది. దీనివల్ల శ్మశానంలో కర్మకాండలు చేసుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ టిడిపి నాయకులు గురువారం ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. జెసిబి సాయంతో ఆ ప్రాంతంలోని వర్షపు నీరంతా కాలువ తీసి బయటకు పంపించారు. శ్మశాన వాటికలో బురద నీరు లేకుండా పనిచేసిన టిడిపి నాయకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, బొబ్బూరి రమేష్, సంగిశెట్టి రమేష్, నాగిశెట్టి చినమాల కొండయ్య, శాను శేషారెడ్డి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

పొగనారుకు డిమాండ్

ప్రజాశక్తి-దర్శి

పొగనారుకు డిమాండ్ పెరిగింది. 6 వేల మొక్కల పొగనారు మూట రూ.2,400 పలుకుతున్నట్లు రైతులు చెబుతున్నారు. మండలంలోని బొట్లపాలెంలో పొగనారు పెట్టిన రైతు మేడికొండ ఏసుపాదం గత రెండు సవత్సరాలుగా బోరు కింద రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని పొగనారు పోసినట్లు తెలిపారు. రెండు ఎకరాలకు రెండు లక్షలు వరకు ఖర్చు అయినట్లు చెప్పారు. అందులో ఒక ఎకరం ఇటీవల కురిసిన వర్షాలకు పొగనారు దెబ్బ తిన్నట్లు తెలిపారు. అదేవిధంగా ఒక ఎకరాకు పైగా బాగానే ఉందన్నారు. 6,000 మొక్కల నారుమూట మొదట్లో 1000 నుంచి రూ.1,500 అమ్మిందన్నారు. వర్షాలకు పొగ తోటలు దెబ్బ తిన్నందున మరలా నాటాల్సి వచ్చిందని అన్నారు.

రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజాశక్తి-సిఎస్ పురం

గతంలో గ్రామాల్లో జరిగిన రీ సర్వేలో కొన్ని పొరపాట్లు జరగడం వల్ల వాటిని సరిదిద్దేందుకు ఈ సర్వే పేరుతో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వే పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తిరిగి ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తామన్నారు. మండలంలోని అరివేముల గ్రామంలో గురువారం గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో గాని పొలాల విస్తీర్ణంలో గాని ఏవైనా తేడాలు ఉంటే తమకు తెలియపరచాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

దర్శి అభివృద్ధికి సహకరించాలి: గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడారు. వెనుకబడిన దర్శి ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దొనకొండలో పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని కోరారు. వలసలను నివారించేందుకు పారిశ్రామిక అభివృద్ధి అవసరమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా మంత్రి, పెద్దలు మనకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ ముందుకు నడిపిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేలో తప్పిదాలను సవరించేందుకే గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు మండల తహశీల్దార్ దిలీప్ కుమార్ అన్నారు. హనుమంతునిపాడు మండలంలోని కోటతిప్పల గ్రామంలో రీ సర్వే వలన కలిగిన ఇబ్బందులను తెలుసుకొని వారి నుంచి అర్జీలు స్వీకరించేందుకు తహశీల్దార్ దిలీప్ కుమార్ ఆధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కోట తిప్పల గ్రామం నుంచి భూ సమస్యల వలన ఇబ్బందిపడిన రైతుల నుంచి 139 అర్జీలు స్వీకరించినట్లు తెలియజేశారు. ఎమ్మార్వో దిలీప్ కుమార్ మాట్లాడుతూ ప్రజలనుంచి వచ్చిన భూ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డి, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ సర్వేయర్లు లక్ష్మీనారాయణ, శ్రీనివాసరెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు నాగార్జున, గురుస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మురుగు కాలువలపై

ఆక్రమణల తొలగింపునకు చర్యలు

పలువురికి నోటీసులు జారీ

పరిశీలించిన సబ్ కలెక్టర్, కమిషనర్



ఆక్రమణదారులతో సబ్ కలెక్టర్ త్రివినాగ్

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో ప్రధాన రహదారుల్లోని మురుగు కాలువల పైకి చేరిన ఆక్రమణలు తొలగించేందుకు రంగం సిద్ధమైంది. రహదారుల్లో రాకపోకలకు అంతరాయం కలుగుతున్నందున మున్సిపల్ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ పాటికే మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఒకటి రెండు రోజుల్లో ఆక్రమణలు తొలగించని పక్షంలో తామే తొలగిస్తామని ఆక్రమణదారులను హెచ్చరించారు. ఆక్రమణలను మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్, మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణలు గురువారం సాయంత్రం పరిశీలించారు. సిబ్బందిని వెంటబెట్టుకుని ఆక్రమణలను గుర్తించి మార్కింగ్ చేశారు. మార్కింగ్ గీత దాటివస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిత్యం వాహనాల రద్దీతో మార్కాపురంలో ప్రయాణం నరకయాతనగా ఉందని సబ్ కలెక్టర్ త్రివినాగ్ పేర్కొన్నారు. రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రజలు సహకరించాలన్నారు. ముందుగా మార్కాపురం పట్టణంలోని కళాశాల రహదారిలో ఆక్రమణలు తొలగిస్తామని చెప్పారు. పట్టణంలోని కంభం రహదారి, నాగులవరం రహదారి, పూలసుబ్బయ్య కాలనీ వైపు వెళ్లే తర్లుపాడు రహదారిలో మురుగు కాలువలపైకి చేరిన ఆక్రమణదారులందరికీ నోటీసులు ఈ పాటికే జారీ చేయడం జరిగింది. వీలైనంత త్వరలో అన్ని రహదారుల్లో ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ఆక్రమణల మార్కింగ్‌లో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణ, టౌన్ ప్లానింగ్ అధికారి కె.శ్రీనివాస్, మార్కాపురం సిఐ పి.సుబ్బారావు, ఎస్ఐ ఎం.సైదుబాబు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ హరిబాబు

సైన్సుపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

సైన్సుపై విద్యార్థులు పూర్తిస్థాయి అవగాహన పెంచుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని జనవిజ్ఞాన వేదిక నాయకుడు డాక్టర్ బి.హరిబాబు అన్నారు. గురువారం శింగరాయకొండ మండలం ఊళ్లపాలెం హైస్కూల్లో మండల స్థాయి చెకుముకి సంబరాలు నిర్వహించారు. సైన్స్ సంబరాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు పల్లెపాటి వంశీ, పి.దయాశ్రీలకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ బి.హరిబాబు మాట్లాడుతూ సైన్స్‌పై జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డిఎస్‌కెవి ప్రసాద్‌రావు, ఎంవివి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పా సెంటర్‌పై పోలీసుల దాడి

ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

గుంటూరు రోడ్డు సారా స్పా, మసాజ్ సెంటర్‌పై తాలూకా పోలీసులు గురువారం మెరుపుదాడులు నిర్వహించారు. స్పాసెంటర్లల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని వచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో తాలూకా సిఐ కె.అజయ్ కుమార్ నేతృత్వంలో పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పా సెంటర్‌లో పనిచేసే ఇద్దరు యువతులు, ఇద్దరు స్పా సెంటర్ నిర్వాహకులు, మసాజ్ చేయించుకోవటానికి వచ్చిన మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఈసందర్భంగా సిఐ కె.అజయ్ కుమార్ మాట్లాడుతూ స్పాసెంటర్‌లో అసాంఘిక కార్యక్రమాలు, వ్యభిచారం నిర్వహిస్తున్నారని ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో దాడులు జరిపామన్నారు. స్పా సెంటర్ నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని సిఐ వెల్లడించారు.

భోజనం రుచికరంగా చేయాలి

పలు పాఠశాలల్లో ఎంఈవో తనిఖీ

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పాఠశాలలో జరుగుతున్న డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, పాఠశాలల రికార్డులను, విద్యార్థుల సామర్థ్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశీలించిన వారిలో మండల విద్యాశాఖ అధికారులు బి.శ్యామ్యూల్ జాన్, ఎంజె ఇందిరా ప్రసాద్ గురువారం మండలంలోని ఇసుక త్రిపురారం పంచాయతీలో రెంటపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ స్కూలు, సిద్ధనపాలెం ఎంపీపీ స్కూలు, మానేపల్లి ఎంపీపీ స్కూల్‌లను తనిఖీ చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తగు సూచనలు సలహాలు చేశారు.

విద్యుత్‌షాక్‌తో యువకుడి మృతి

ప్రజాశక్తి-కురిచేడు

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. కురిచేడు ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. అంకె ఏడుకొండలు(36) పొలానికి వెళ్లి పొలం పనులు చేస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి వారి బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సాగర్ కాలువలో దూకి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-దర్శి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

అప్పుల బాధతో భార్యాభర్తల మధ్య గొడవలు రావడంతో స్థానిక పట్టణానికి చెందిన షేక్ రఫీ(38) కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం ఇంటి నుంచి వెళ్లి కురిచేడు రోడ్డులోని సాగర్ కాల్వ వద్ద చెప్పులు విడిచి సాగర్ కాలువలో దూకాడు. గురువారం పొదిలి రోడ్డులోని పవర్ ప్రాజెక్టు వద్ద శవంగా తేలాడు. భార్య సాజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ ఎం.మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి స్వగ్రామం వినుకొండ కాగా పుచ్చలమెట్టలో నివాసం ఉంటున్నాడు. రఫీ మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

మద్యం ధరలు తగ్గించాలని...

మందుబాబు ఆత్మహత్యాయత్నం..!

ప్రజాశక్తి-మార్కాపురం

మద్యం ధరలు తగ్గించాలని ఓ మందుబాబు ఆత్మహత్యకు యత్నించాడు. ఈ ఘటన మండల పరిధిలోని రాయవరంలోని మద్యం దుకాణం వద్ద గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం..రాయవరం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తిమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మద్యం ధరలు అధికంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరలు తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు హామీ నిలుపుకోవాలన్నారు. ధరలు తగ్గించకపోవడాన్ని నిరసిస్తూ ఒంటిపై డీజిల్ పోసుకుని నిప్పంటించుకునేందుకు ప్రయత్నించాడు. ఈ విషయాన్ని గమనించి స్థానికులు వెంటనే స్పందించి వెంకటేశ్వర్లును కాపాడారు.



ఆత్మహత్యాయత్నం చేస్తున్న మందుబాబు

ఐదుగురు బైక్ దొంగలు అరెస్టు

13 బైక్‌లు, 2 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-శింగరాయకొండ

బైక్ దొంగతనాలు, గంజాయి అమ్మకాలు చేసి జల్సాలు చేస్తున్న ఐదుగురిని అరెస్టు చేసి వారి నుండి 13 బైక్‌లు, 2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సిఐ హజరత్తయ్య తెలిపారు. గురువారం రాత్రి సర్కిల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. చిలకలూరిపేటకు చెందిన కుంభా గోపి, ఉయ్యాల రవి, గుంటూరు జిల్లా తెనాలికి చెందిన చుక్క నాగగోపిచంద్, కొత్తపట్నం మండలం మోటుమాలకు చెందిన కోడూరి సుబ్బారెడ్డి, జె.పంగులూరు చెందిన రాగినబోయిన వాసుబాబు ఈ ఐదుగురు దొంగలు మోటార్ సైకిళ్ళు దొంగిలించి బైకుల దొంగతనం చేసి అమ్ముకుంటూ జల్సాలు చేసేవారు. వీరు పలుకేసుల్లో జైలుకు కూడా వెళ్లివచ్చారు. ఈ క్రమంలో డబ్బులు చాలక గంజాయి అమ్మకం ప్రారంభించారు. వీరు ఆంధ్ర, ఒరిస్సా బార్డర్లో నాలుగు రోజుల క్రితం రెండు కేజీల గంజాయిని కొనుగోలు చేసి చిన్నచిన్న ప్యాకెట్లు చేసే పనిలో ఉండగా శింగరాయకొండలోని జాతీయ రహదారిపై పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు సారథ్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి వీరిని పట్టుకోవడం జరిగిందన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సిఐ హజరత్తయ్య

ఆటో తగిలి బాలుడికి గాయాలు..

ఆందోళనతో డ్రైవర్ ఆత్మహత్య

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ఆటో నడుపుతుండగా బాలుడికి తగిలి గాయాలు కావడంతో తనను ఏమైనా చేస్తారేమోననే భయంతో ఆటో డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన పుల్లలచెరువు మండలంలోని తెల్లగట్ల గ్రామంలో జరిగింది. అందిన వివరాల మేరకు.. తెల్లగట్ల గ్రామానికి చెందిన చిలకాబత్తిన పోచాలు (20) ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం ఆటో నడుపుతుండగా ఒక బాలుడికి తగిలి చిన్న గాయాలయ్యాయి. బాలుడికి గాయాలు కావడంతో తనకు ఏమైనా అవుతుందనే ఆందోళనకు గురైన పోచాలు తీవ్ర మనస్తాపంతో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోచాలు తల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు పుల్లచెరువు ఎస్ఐ సంపత్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు.. యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

కారు ఢీకొని యువకుడికి గాయాలైన సంఘటన గురువారం నాగులుప్పలపాడులో జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన దేవరపల్లి మహేష్ ద్విచక్ర వాహనంపై నిడమానూరు నుండి స్వగ్రామానికి వస్తూ నాగులుప్పలపాడు సెంటరులో ఉప్పుగుండూరు వైపు తిరిగాడు. అదేక్రమంలో ఒంగోలు నుండి చీరాల వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో మహేష్ ద్విచక్ర వాహనంపై నుండి క్రింద పడ్డాడు. తలకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మహేష్‌ను 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-బేస్తవారిపేట

బేస్తవారిపేట ఆర్.కె.నగర్ జంక్షన్‌లో అక్రమంగా తరలిస్తున్న 30 క్వార్టర్ల మద్యం బాటిళ్లను బేస్తవారిపేట ఎస్ఐ రవీంద్రారెడ్డి గురువారం స్వాధీనం చేసుకున్నారు. తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. నిందితున్ని కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఎస్ఐ రవీందర్ రెడ్డి తెలిపారు.

అక్రమంగా నిల్వ చేసిన టపాసులు స్వాధీనం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని వివేకానంద విద్యాపీఠం సమీపంలోని ఓ రేకుల షెడ్డులో అక్రమంగా నిల్వ చేసిన రూ.3 లక్షల విలువైన బాణాసంచాను పోలీసులు గురువారం సాయంత్రం స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్ట్ చేశారు. వివరాలు ఇలా... అక్రమంగా నిల్వ చేసిన బాణాసంచా విషయం పట్టణ ఎస్ఐ ఎం.సైదుబాబుకు ఓ అజ్ఞాత వ్యక్తి సమాచారం ఇచ్చారు. సిఐ పి.సుబ్బారావు, పట్టణ ఎస్ఐ సైదుబాబు తమ సిబ్బందితో వేముల సత్యం రేకుల షెడ్డును తనిఖీ చేశారు. అక్రమంగా నిల్వ చేసిన బాణాసంచా బయట పడింది. దీపావళి పర్వదినం సందర్భంగా అమ్ముకునేందుకు మార్కాపురం మండలంలోని అమ్మవారిపల్లెకు చెందిన పోలేబోయిన వెంకటేశ్వర్లు నెల్లూరులోని తక్కువ ధరకు బాణాసంచా కొనుగోలు చేసి నిల్వ చేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడు పోలేబోయిన వెంకటేశ్వర్లును అరెస్టు చేశారు.

కంభం రూరల్: కంభం పట్టణంలోని సంగా వీధిలో అక్రమంగా నిల్వ ఉంచిన రూ.3 లక్షల విలువైన టపాసులను కంభం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కంభం సీఐ కె.మల్లికార్జున రావు, నర్సింహారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టల్‌లో ఎంపీడీవో తనిఖీ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని అమ్మనబ్రోలు ఎస్సీ బాలుర హాస్టల్, బాలికల గురుకుల పాఠశాల హాస్టల్స్‌ను గురువారం ఎంపీడీవో వై.మహాలక్ష్మి , ఆకస్మిక తనిఖీ చేసారు. హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్యను పరిశీలించారు భోజనం నాణ్యతను పరిశీలించారు. బాలికల గురుకుల పాఠశాల హాస్టల్‌ను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో తగుజాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ తోట లింగయ్య, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



చెక్కును అందజేస్తున్న ప్రకాశరావు

సిఎం సహాయనిధికి విరాళం

ప్రజాశక్తి - బాపట్ల

ఇటీవల సంభవించిన వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి పట్టణంలోని ఇమ్మడిశెట్టివారి పాలెం అష్టలక్ష్మి దేవాలయం అధ్యక్షులు నరాలశెట్టి ప్రకాశరావు రూ.40వేల విలువైన చెక్కును ఎంఎల్ఎ వేగేశన నరేంద్రవర్మకు గురువారం అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఉడతాభక్తిగా అష్టలక్ష్మి దేవాలయం తరపున సహాయం అందిస్తున్నట్లు ప్రకాశరావు తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గెల్లి దిలీప్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షుడు గోలపల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మానం విజేత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వాసవీ క్లబ్ అధ్యక్షుడు రవిచంద్రన్

వాసవీ క్లబ్ సేవలు విస్తృతం

ప్రజాశక్తి - చీరాల

సామాజిక సేవా కార్యక్రమాలను వాసవి క్లబ్ ద్వారా మరింతగా విస్తృతం చేస్తామని క్లబ్ అధ్యక్షులు రవిచంద్రన్ అన్నారు. వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో రూ.5లక్షలతో వివిధ సేవా కార్యక్రమాలను ఆయన గురువారం ప్రారంభించారు. పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం బెంచీలు, బాలింతల కోసం స్థానిక బస్టాండులో బాలింతల సౌకర్యార్థం తల్లి, బిడ్డకు పాలిచ్చే ప్రత్యేక గది ఏర్పాటు, పట్టణంలో బస్ షెల్టర్ ఏర్పాటు తోపాటు సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. క్లబ్ ద్వారా ఇప్పటికే ప్రపంచ దేశాలతో పాటు తొమ్మిది రాష్ట్రాల్లోనూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో సేవలను విస్తృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వెంకట సూర్య ప్రకాష్, వాసవి క్లబ్ అధ్యక్షులు వల్ల వెంకటేశ్వరావు, సురేష్ బాబు, బ్రహ్మానందం, సుదర్శనం, జగదీష్, కృష్ణమూర్తి, సత్యనారాయణ పాల్గొన్నారు.



పొలాలు పరిశీలిస్తున్న ఆర్డీఓ అఖిల

పొలాలను పరిశీలించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని దరివాద పొలాలను ఆర్డీఒ అఖిల గురు వారం పరిశీలించారు. పంట కాలవ అడ్డుకట్టలను ఆర్డీఒ సమక్షంలో తొలగించారు. 3నెలల క్రితం కాలువ హద్దులు తమ పొలాల పరిధిలో ఉన్నాయని కొండారెడ్డి, అనీల్ కుమార్ అనే వ్యక్తి కింద పొలాలకు నీళ్లు రాకుండా కాలువ కు అడ్డుకట్ట వేశారు. దీంతో కాలువ కింద సాగు చేస్తున్న 1500 ఎకరాలకు చెందిన రైతులు ఉన్నతాధికారులను ఆశ్రయించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆర్డిఓ అఖిల పొలాలను పరిశీలించి పంట కాలువకు అడ్డుకట్టలను తొలగించారు. తమ భూమిక సంబంధించిన పూర్తి రికార్డులను కార్యాలయానికి తీసుకురావాలని రైతుకు ఆర్డీఒ సూచించారు. కార్యక్రమంలో తహశీల్దారు గోపికృష్ణ, రెవిన్యూ, పంచాయతీ, ఇరిగేషన్ సిబ్బంది ఉన్నారు.

రాష్ట్రంలో జగన్ ఓ గంజాయి మొక్క

జగన్మోహన్‌రెడ్డిపై నిప్పులు చెరిగిన మంత్రి అనగాని, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్రానికి జగన్ ఓ గంజాయి మొక్కని, అన్యాయాలు, అక్రమాలు, దోపిడీ, దౌర్జన్యాలతో ఐదేళ్ల రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన వ్యక్తని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తీవ్ర విమర్శలు చేశారు. స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి అభ్యర్థి ఆలపాటి రాజతో కలిసి మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా లేకపోయిన సిగ్గు విడిచి మంత్రి లోకేష్‌పై విమర్శలు చేయడం విచారకరమని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో రెండు లక్షల మంది ఆడపిల్లలపై అఘాయిత్యాలు జరిగాయని గుర్తు చేశారు. దిశ చట్టం ఏర్పాటు చేశానని గొప్పలు చెప్పుకుంటున్న జగన్ అసలు దిశా చట్టం అనేది ఉందాని ప్రశ్నించారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి లోకేష్‌ను విమర్శించే స్థాయి జగన్‌కు లేదని అన్నారు. మంత్రి లోకేష్ మంచి ఆశయాలతో యువత భవిష్యత్తుకు అనేక కంపెనీలను అమరావతి, విశాఖ, అనంతపురం, తిరుపతి పట్టణాలకు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఒక్క పరిశ్రమను తీసుకురాకుండా ఉన్న పరిశ్రమలను వెళ్ళగొట్టిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదని అన్నారు. తల్లి, చెల్లిని చూడని వ్యక్తి మహిళా పక్షపాతని చెప్పటం సిగ్గుచేటని విమర్శలు చేశారు. ఐదేళ్ల జగన్ పాలన రాష్ట్రానికి శాపమని అన్నారు. 30ఏళ్ల అభివృద్ధి వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. రూ.10లక్షల కోట్లపైగా అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళి తీయించిన ఘనుడని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ 125రోజుల పాలనలో ప్రజలకు



సమావేశంలో మంత్రి అనగానీ సత్యప్రసాద్, ఆలపాటి రాజా

ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకుంటూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని కొనియాడారు. మాజీ మంత్రి, ఎంఎల్‌సి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనను కృష్ణ, గుంటూరు జిల్లాల ఎంఎల్‌సి అభ్యర్థిగా ఎంపిక చేయటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. 125రోజుల పాలనా కాలంలో గాడితప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేసేందుకు కృషి చేస్తున్న గొప్ప వ్యక్తి చంద్రబాబు అన్నారు. అబద్ధాలే అజెండాగా ప్రజలను ఐదేళ్లు నానా ఇబ్బందులకు గురిచేసిన జగన్మోహన్ రెడ్డి విమర్శించటం తగదన్నారు. తెనాలిలో మహిళ చనిపోతే రెచ్చగొట్టే వ్యాఖ్యలతో జగన్ మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికలకు పట్టభద్రులందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియపై అవగాహనా కల్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అనగాని శివప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షులు పట్టాభి రామారావు, రూరల్ అధ్యక్షుడు రామాంజనేయులు, సుబ్రహ్మణ్యం, జివి నాగేశ్వరరావు, తేజ పాల్గొన్నారు.

రాజుగారిపాలెంలో మొసలి కలకలం

- గాలిస్తున్న అటవీ శాఖ అధికారులు
- ఆందోళన చెందుతున్న రైతులు

ప్రజాశక్తి -మార్టూరు రూరల్

చెక్ డాంలో మొసలి సంచరిస్తుందనే వార్త రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. అటవీ శాఖ అధికారులు, రైతుల వివరాల ప్రకారం మార్టూరు సమీపంలోని రాజుగారిపాలెం గ్రామంలోని వాగులో గత రెండు రోజులుగా మొసలి సంచరిస్తుందని గమనించిన రైతులు ఆందోళనతో పోలీసులను ఆశ్రయించారు. స్పందించిన సిఐ మాదినేని శేషగిరిరావు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. గ్రామంలోని వాగు పరిసరాలను ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్, స్థానిక పోలీసు, రెవెన్యూ అధికారులు అటవీ శాఖ సిబ్బందితో విస్తృతంగా గాలించారు. అయినప్పటికి మొసలి ఆచూకీ లభించలేదు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి రమేష్ స్థానికులతో మాట్లాడుతూ గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, వాగు పరిసరాల్లో సంచరించరాదని సూచించారు. పశు వులను నీటి కోసం వదలరాదని తెలిపారు. నీటి మడుగులో మొసలి జాడ ఉన్నట్లయితే మొసలి తాలుకు మల విసర్జన ద్వారా దాని ఆచూకీ తెలుసుకోగలమని



మొసలికోసం గాలిస్తున్న అటవీ అధికారులు


అన్నారు. స్థానికులు అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి ఆచూకీ లభించినా తమకు తెలియచేయాలని కోరారు. నీటిమడుగులో మొసలి ఉన్నట్లయితే శ్రీశైలం వద్ద ఉన్న మొసలిని పట్టుకొనే టీమును రప్పించి దానిని పట్టుకుంటామని అన్నారు. మొసలి ఆచూకీ లభించకపోవడంతో గ్రామస్తుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. వ్యవసాయ పనుల కోసం నిత్యం వాగు సమీపంలో పనులు చేసుకుంటున్న రైతులు ఈ ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

జిల్లాస్థాయిలో రైతు సదస్సులు నిర్వహించాలి

సదస్సులకు రైతు సంఘాలను ఆహ్వానించాలని రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - ఇంకొల్లు

రెవిన్యూ సమస్యలు పరిష్కారం కోసం రైతు సంఘాలతో చర్చించాలని, జిల్లా స్థాయిలో ముందు సదస్సులు నిర్వహించా లని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల రామకోటేశ్వరరావు డిమాండ్ చేశారు. రైతు సదస్సులు నిర్వహించాలని కోరుతూ బుధవారం ప్రకటనలో కోరారు. గత ప్రభుత్వం సర్వే పేరుతో భూ సమస్య లను జటిలం చేసిందని ఆరోపించారు. ఇప్పటి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడంపట్ల రైతు సంఘా లు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రెవిన్యూ అధికారులతో పాటు రైతు సంఘాలను ఆహ్వానించి సమస్య పరిష్కా రానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించాలని కోరారు. రైతులు, రైతు ప్రతినిధుల నుండి చర్చల్లో వచ్చిన సూచన లను పరిగణంలోకి తీసుకుంటే సరైన నిర్ణయం చేయటా



కె రామకోటేశ్వరరావు

నికి అవకాశం ఉంటుందని తెలిపారు. అలా చేయకుండా హడావిడిగా గ్రామ సభలు జరిపి హడావిడి చేస్తే మరల తప్పు లు జరిగే అవకాశం ఉందని అన్నారు. కనుక ప్రభుత్వం ఇప్పుడైనా మొదట జిల్లా స్థాయి, ఆ తర్వాత మండల స్థాయి రైతు సదస్సులు జరిపి తప్పులు పునరావృతం కాకుండా తగిన కసరత్తు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆగస్టులో సదస్సు లు నిర్వహిస్తామని చెప్పి వాయిదా వేసిన కారణం కూడా సహేతుకమైందేనని పేర్కొన్నారు. సెప్టెంబరు మొదటి వారంలో నిర్వహిస్తామని చెప్పినప్పటికీ విజయవాడ వరదల కారణంగా వాయిదా వేయాల్సి వచ్చిందని తెలి పారు. ఇప్పుడు హడావిడిగా గ్రామ సభలకు వెళ్ళటం సరైనది కాదని పేర్కొన్నారు. ఇప్పుడైనా వెంటనే జిల్లా స్థాయి సదస్సు నిర్వహించి వివిధ ప్రతిపాదనలను పరిశీలించి మంచి నిర్ణయాన్ని చేసి గ్రామ సభలు ప్రారంభించాలని కోరారు.



ముప్పలనేని విగ్రహానికి నివాళులర్పిస్తున్న నరేంద్రవర్మ

ముప్పలనేని కృషి మరువలేనిది

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల విద్యా సంస్థల అధినేత ముప్పలనేని శేషగిరి రావు ఈ ప్రాంత విద్యాభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీ యులని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ముప్పలనేని శేషగిరిరావు 91వ జయంతి సందర్భంగా ముప్పలనేని స్మృతి వనం వద్ద ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నరేంద్రవర్మ మాట్లాడుతూ బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ పూర్వ అధ్యక్షు నిగా, శాసన మండలి సభ్యునిగా, శాసన సభ్యునిగా, బాపట్ల విద్యా భివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో ముప్పలనేని తనయుడు, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాం రావు, ముప్పలనేని సుమంత్ బాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు గోలపల శ్రీనివాస్, పులి వాసు, తోట నారాయ ణ, జిట్టా శ్రీనివాసరావు, అల్లం గోపికృష్ణ, పమిడి భాస్కర రావు, గొర్ల శ్రీనివాసరావు, మానం విజేత పాల్గొన్నారు.



ఎఎస్ఐని సత్కరిస్తున్న పోలీసు సిబ్బంది

ఎఎస్ఐకి సన్మానం

ప్రజాశక్తి - నిజాంపట్నం

స్థానిక పోలీసు స్టేషన్లో ఎఎస్ఐగా పనిచేస్తున్న కొండవీటి బాబురావు భట్టిప్రోలుకు బదిలీ అయిన సందర్భంగా ఆయనకు గురువారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఎస్ఐ కెకె తిరుపతిరావు తోపాటు పోలీసు సిబ్బంది ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చేసిన సేవలను ఎస్ఐ తిరుపతిరావు కొనియాడారు. ఎంతో నిబద్ధతతో పనిచేయంతోనే ఆయన ఇప్పటివరకు పోలీసు ఉన్నతాధికారుల చేతుల మీదుగా 13క్యాష్ రివార్డులు, 4 ప్రశంస అవార్డులు అందుకున్నారని తెలిపారు.



షటిల్ పోటీలను ప్రారంభిస్తున్న సెక్రటరీ గోవర్ధనమూర్తి

ఉత్సాహంగా షటిల్ పోటీలు

ప్రజాశక్తి - చీరాల

కొత్తపేట రావి సుబ్బారాయుడు కళ్యాణ మండపం లోని ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 మెన్ అండ్ ఉమెన్ షటిల్ పోటీలు గురు వారం ఉత్సాహంగా జరిగాయి. కారుణ్య సేవా సమితి సెక్రటరీ గోవర్ధన్ మూర్తి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ హుమాయున్ కబీర్ పోటీలను ప్రారంభించారు. విద్యార్థి దశ నుంచే మంచి క్రీడాకారులుగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అండర్ 14, అండర్ 17 స్థాయిల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ కోఆర్డినేటర్ సీతాదేవి అన్నారు. పోటీల్లో ఎంపికైన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయను న్నట్లు తెలిపారు. పోటీల్లో 100 మంది బాలికలు, 100 మంది బాలురు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలను ఫిజికల్ డైరెక్టర్ రాణి, బ్యాడ్మింట అసోసియేషన్ ప్రతినిధి కబీర్ పర్యవేక్షించారు. పోటీలను ఎం సీతాదేవి, కె రాణి, శ్రీనివాసరావు, కోచ్ ప్రసాద్ పర్యవేక్షించారు.

గుత్తికొండవారిపాలెంలో ఏం జరిగింది..?

- డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన ఉన్నతాధికారులు
- గోప్యంగా పర్యటించడంపై కార్పొరేషన్ వర్గాలలో చర్చ

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

గుత్తికొండవారిపాలెంలో గురువారం ఏం జరిగింది. అక్కడున్న డంపింగ్ యార్డ్‌ను కార్పొరేషన్ ఉన్నత అధికారులు పరిశీలించారు. మున్సిపల్ శాఖ గుంటూరు రీజనల్ డైరెక్టర్, నెల్లూరు ఎస్ఇ, ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్, మున్సిపల్ ఇంజినీర్ ఇతర అధికారులు బందంగా వెళ్లి డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. అధికారుల పర్యటన అంతా గోప్యంగా జరిగింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. అక్కడ చెత్త శుద్ధి, నిర్వహణ బాధ్యతను గతంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ గుంటూరుకు చెందిన తరుణి అసోసియేట్‌కు అప్పగించారు. చెత్త మొత్తాన్ని శుద్ధి చేసే బాధ్యత, వాతావరణం కాలుష్యం కాకుండా భూమిలో భద్రపరిచే బాధ్యత కూడా ఆఏజెన్సీ తీసుకుంది. వ్యర్థాలను వాళ్లు అక్కడ నుంచి తరలించే బాధ్యతను కూడా అప్పజెప్పారు. ఇది సుమారు రూ.5 కోట్ల రూపాయల ఒప్పందం అని సమాచారం. దాదాపు 75 వేల టన్నుల చెత్తను వాళ్లు శుభ్రపరిచే పని చేయాలి. ఇప్పుడు తరుణి అసోసియేట్‌కి ప్రభుత్వం బిల్లులు చెల్లించాల్సి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతోపాటు ఒంగోలు కార్పొరేషన్ నిధులు కూడా ఏజెన్సీకి ఇవ్వాలి. పనులు దక్కించుకున్న ఏజెన్సీ సక్రమంగా అక్కడ చెత్తను నిర్వహించిందా..? లేదా అనేదానిమీద గురువారం కార్పొరేషన్ ఉన్నత అధికారుల కమిటీ అక్కడ పరిశీలన చేసింది. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగానే ఆ ఏజెన్సీకి నిధులు విడుదలవుతాయి. గుత్తికొండ వారిపాలెం డంపింగ్ యార్డ్‌లో చెత్త నిర్వహణ వ్యవహారంలో ఒంగోలు కార్పొరేషన్ అధికారులు ఏజెన్సీ తో కలిసి బిల్లుల నిర్వహణ వ్యవహారంలో కొంత గోల్ మాల్ చేశారనే విమర్శలు ఉన్నాయి. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలు పాటించకుండా పనులు చేశారనే విమర్శ ఉంది. ఉన్నత అధికారుల కమిటీ పరిశీలన వెనుక ఈ కోణం కూడా ఉన్నట్లు తెలిసింది. అయితే కార్పొరేషన్ అధికారులు మాత్రం ఇది కేవలం సంబంధిత ఏజెన్సీకి బిల్లులు చెల్లించే విషయంలో పరిశీలన చేసి నివేదిక సమర్పించేందు కోసమే ఉన్నతాధికారులు వచ్చినట్లుగా చెబుతున్నారు. అధికారుల పర్యటన అంతా గోప్యంగా జరగడం కార్పొరేషన్ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

జిల్లా రెవెన్యూ అధికారుల బదిలీ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల, ప్రకాశం జిల్లాల డిఆర్ఒలు బదిలీ అయ్యారు. ప్రకాశం డిఆర్ఒగా బి.చిన ఓబులేసు, బాపట్ల డిఆర్ఒగా గంగాధర్ గౌడ్ రానున్నారు. అదే విధంగా చీరాల ఆర్‌డిఒ దేవరకొండ అఖిల రామచంద్రాపురం బదిలీ అయ్యారు. తిరుపతిలో డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్న తూమాటి చంద్రశేఖర్ నాయుడు చీరాల ఆర్‌డిఒగా రానున్నారు.

26, 27 తేదీల్లో మాగుంట పర్యటన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 26, 27 తేదీలలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. 26న ఉదయం 8 గంటలకు తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30 గంటలకు ఒంగోలు టిడిపి కార్యాలయంలో జరిగే పార్టీ సభ్యత్వ నమోదు, స్వీకరణ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు ఒంగోలులో దక్షిణ బైపాస్ రోడ్డులోని సాయి ఐటిఎ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న 43వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డెంటల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు తన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. సాయంత్రం 4గంటలకు ఒంగోలులో స్థానికంగా జరిగే కార్యక్రమాలకు హాజరవుతారు. ఈనెల 27న ఉదయం 8 గంటలకు తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఉదయం 10 గంటలకు తర్లుపాడులో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణలో పాఠశాల 75 వసంతాలు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు ఒంగోలులోని తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి

ప్రజాశక్తి-కొత్తపట్నం

తుఫాను ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి. కొండారెడ్డి కోరారు. కొత్తపట్నంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తపట్నంలో ఉప్పు కొటార్లు, అల్లూరులో మెట్ట వరి, సంకువానికుంటలో జూటు పంట దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపో యారని తెలిపారు. కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం దెబ్బతిన్న పంటలను ఎన్యూమరేషన్ చేయించి రైతులకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలన్నారు. తుఫాను కాలంలో తీర ప్రాంత మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు ఉపశమనం కలిగించేలా ప్రభుత్వం సాయం అందించాలని కోరారు. కొత్తపట్నంలోని గంగమ్మ గుడి వద్ద ఎస్‌టి కాలనీవాసుల ఇళ్లలోకి నీళ్లు రావడంతో ప్రజలు పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్నట్లు తెలిపారు. బాధితులకు వరద సహాయం అందించాలన్నారు. గ్రామాలకు వెళ్లే రోడ్లు, గ్రామాలలోని అంతర్గత రోడ్లపై గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకల సమయంలో ప్రజలు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. నివాస ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉందని తెలిపారు. విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. అధికారులు స్పందించి మురుగునీరును బయటకు పంపే ఏర్పాట్లు చేయాలన్నారు. రోడ్లకు మరమ్మతులు చేయించాలని కోరారు. సిపిఎం మండల కార్య దర్శి సూరిని స్వామిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ కూలీలు, పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు పట్టపు ప్రకాశం, భాగ్యలక్ష్మి, పి.చలపతి రెడ్డి, వి.యానాది, ఆర్.దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీలో జాప్యం లేకుండా చూడాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రేషన్ సరుకుల పంపిణీ, సరఫరాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ స్పష్టం చేశారు. బదిలీల అనంతరం పౌర సరఫరాల శాఖలో కొత్త చేరిన అధికారులతో జేసీ గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రేషన్ సరుకుల పంపిణీలో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ విషయంలో ప్రజల నుంచి ఏమైనా ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించి పరిష్కరించాలని వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఎస్.పద్మశ్రీ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

విద్యార్థులకు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించేదుకు , పోలీస్ శాఖ పట్ల మంచి దక్పథం, స్ఫూర్తి కల్పించే సదుద్దేశంతో వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు బాపట్ల ఎస్‌పి తుషార్ డూడి తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని స్కూళ్లు, కళాశాలల విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో 'సైబర్ నేరాల నియంత్రణలో యువత పాత్ర' అనే అంశంపై వ్యాసరచన పోటీలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ఈనెల 31 వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని స్కూల్స్, కళాశాలల విద్యా ర్థులకు సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర అనే అంశంపై పోలీస్ అధికారులు వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలులో వ్యాసరచన పోటీలో పాల్గొన్న పోలీసులు

పోలీస్ సిబ్బందికి వ్యాస రచన పోటీలు

ఒంగోలు : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్‌పి కార్యాల యంలో పోలీసు సిబ్బందికి గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లాలోని ఎఆర్ స్వాట్ టీం, స్పెషల్ పార్టీ సిబ్బంది ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్‌పి దామోదర్ ఆదేశాల మేరకు 'ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై పోలీస్ సిబ్బందికివ్యాసరచన పోటీ నిర్వహించారు. మంచి ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేయనున్నారు. పోటీలను ఎఆర్ అడిషనల్ ఎస్‌పి అశోక్ బాబు, ఎఆర్ డిఎస్‌పి చంద్ర శేఖర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు రమేష్ కష్ణన్, రమణా రెడ్డి, ఎఆర్ ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.



బాపట్లలో వ్యాసరచన పోటీలకు హాజరైన విద్యార్థులు



చంద్రబాబు కు విరాళం అందజేస్తున్న నాయకులు

ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.లక్ష విరాళం అందజేత

ప్రజాశక్తి- ఒంగోలు

ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వెలగపూడిలోని ఆయన కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కొల్లా నారాయణరావు , వ్యవస్థాపక అధ్యక్షుడు ఫణీంద్ర, ఉపాధ్యక్షులు చెన్నకేశవులు, రమేష్ బాబు, అధ్యక్షుడు హరిదాసుల లీలా మాధవరావు, ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

డిఇఒగా కిరణ్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



కిరణ్ కుమార్

జిల్లా విద్యా శాఖ అధికారిగా కిరణ్ కుమార్ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కిరణ్ కుమార్ ప్రస్తుతం గుంటూరు జిల్లా బోయపాలెం డైట్‌లో సీనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఒంగోలు పనిచేస్తున్న డిఇఒ డి.సుభద్రపై పాఠశాలల రెన్యువల్‌లో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణల నేపథ్యంలో కొత్త డిఇఒ నియామకం జరిగినట్లు సమాచారం. డిఇఒ సుభద్రకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకపోవటం గమనార్హం



లోక్ సభ స్పీకర్‌తో ఒంగోలు ఎంపీ మాగుంట

లోక్‌సభ స్పీకర్‌ను కలిసిన మాగుంట

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు, గహ, పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ చైర్మన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

పాఠశాల పూర్వ విద్యార్థికి నివాళి

ప్రజాశక్తి- కొత్తపట్నం

పాఠశాల పూర్వ విద్యార్థి పి.సుబ్బారావుకు ఘనంగా నివాళు లర్పించినట్లు కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్ తెలిపారు. ఈతముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గత సంవత్సరం మతి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి, ఎఆర్ కానిస్టేబుల్ సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం ఎస్ఐ వేముల సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెంచు పున్నయ్య, ఉపాధ్యాయుడు నగేష్, హెడ్ కానిస్టేబుల్ పాండు రంగారావు, మహిళా పోలీస్ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈపురపాలెం కాలువలో యువకుడు మృతి

ప్రజాశక్తి - చీరాల



సాయి (ఫైల్ ఫోటో)

సముద్రతీరంలోని ఓ రిసార్టుకు ఇంటర్నెట్ కేబుల్ వైరు లాగుతూ ప్రమాదవశాత్తు ఈపురి పాలెం స్ట్రెయిట్ కట్ కాలవ లో పడి యువకుడు మృతి సంఘటన బాపట్ల మండ లం అడవి పల్లెపాలెంలో గురువారం సాయంత్రం జరిగింది. చీరాల పట్టణం శ్రీనివాసనగర్‌కు చెందిన సాయి (18) పట్టణంలోని బాలాజీ ఇంటర్నెట్ కేబుల్ సర్వీసులో పనిచేస్తున్నారు. అడవి పాలెంలోని ఓ రిసార్టుకు ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేందుకు తనతో పనిచేసే శ్రీనివాసరెడ్డి, సిబ్బందితో కలిసి ఆ ప్రాం తానికి చేరుకున్నారు. ఇంటర్నెట్ వైరు లాగేందుకు ఈపురి పాలెం స్ట్రెయిట్ కట్ కాలువ అడ్డుగా ఉండడంతో లోతు లేద నుకొని కాలవలో దిగి నెట్ వైరు లాగుతుండగా ప్రమాద వశాత్తు సాయి, శ్రీనివాసరెడ్డి ఇరువురు కాలువలోని గుంట లో పడి మునిగిపోయారు. గొయ్యిలోతుగా ఉండటంతో సాయి వెంటనే నీటిలో మునిగిపోయి మృతి చెందాడు. ప్రక్కనే ఉన్న శ్రీనివాసరెడ్డి నీటిలో మునిగిపోతూ ఉండటం తో గమనించిన మత్స్యకారులు వెంటనే బోటు సహాయంతో శ్రీనివాసరెడ్డిని కాపాడారు. మత్స్యకారులు మృతదేహాన్ని వెలికి తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.



వైద్య ఆరోగ్య కార్యాలయంలో సమావేశమైన కేంద్ర బృందం

వైద్యారోగ్య సేవలను పరిశీలించిన కేంద్ర బృందం

ప్రజాశక్తి - బాపట్ల

జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను రెండు రోజులపాటు కేంద్ర ప్రభుత్వ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వరుణ్‌గైకె ఆధ్వర్యంలో కేంద్ర బృందం పరిశీలించి నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎస్ విజయమ్మ తెలి పారు. వైద్య ఆరోగ్య అధికారితో గురువారం సమావేశం అయ్యారు. అడిషనల్ డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలను పరిశీలించామని అన్నారు. వైద్య సేవలు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశా రు. తమ పరిశీలన నివేదిక ప్రభుత్వానికి అందిస్తామని తెలి పారు. డిఐఓ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య, ఆరోగ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపల్లె : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా కేంద్ర బృందం సభ్యులు గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. నేషనల్ మానిటరింగ్ బృంద సభ్యులు లోహిత్‌రెడ్డి, శ్రీరామ్‌రెడ్డి మండలంలోని సింగుపాలెం, గుడికాయలంక గ్రామాలను సందర్శించారు. ఉపాధి హామీ, సిసి రోడ్లు, నర్సరీ, రక్షిత మంచినీటి పథకం, వన నర్సరీ, అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్య ఉప కేంద్రం పరిశీలించారు. పంచాయతీ లో రికార్డులు పరిశీలించారు. ఎంపిడిఒ ఎం శోభారాణి, పి ఓపిఆర్డి ప్రసాదరావు, ఎపిడి సిహెచ్ సువార్త, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి ఎపిఒ సుబ్బరాజు పాల్గొన్నారు.

సంతమాగులూరు : మండలంలోని మక్కెనవారిపాలెం, వెల్లలచెరువు, అడవిపాలెం గ్రామాల్లో కేంద్ర బృందం శు క్రవారం ఉదయం పర్యటిస్తారని ఎంపిడిఒ కిరణ్మయి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఉపాధి హామీ, డ్వాక్రా సంఘాలు, అంగన్‌వాడీ, గృహనిర్మాణం, సిసి రోడ్లు, డ్రైనేజీ తదితర పథకాల అమలు ఎలా ఉందనేది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. సంబంధిత అధికారులు తమ నివేదికలతో ఆయా గ్రామాల్లో పాల్గొనాలని తెలిపారు.

రైతుల సమస్యల పరిష్కారానికి గ్రామసభలు



గ్రామ సభలో మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీనివాసరావు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గత ప్రభుత్వం వివిధ గ్రామాల్లో నిర్వహించిన రీ సర్వే ద్వారా రైతుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు ఎం శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని గొరిగపూడి గ్రామంలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో రీ సర్వే ద్వారా ఎదురైన వివిధ రకాల సమస్యలను రైతులు అర్జీల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ రీ సర్వే ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి మండల సర్వేయర్ బి శ్రీనివాసరావు, సర్పంచి గరికపాటి మల్లిక, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వరరావు, విఆర్ఒ పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి గోలి శ్రీనివాసరావు, గ్రామ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

రేపల్లె : గతంలో భూముల రీ సర్వే చేసిన గ్రామాల్లో భూమి సమస్యలు పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు అన్నారు. మండలం లోని పరిసపాడు గ్రామంలో భూముల రీ సర్వేపై సర్పంచ్ గుడి రమాదేవి అంకసుబ్బారావు అధ్యక్షతన గురువారం గ్రామ సభ నిర్వహించారు. రీ సర్వేలోని విస్తీర్ణంలో తేడాలు, ఖాతా నెంబర్ తప్పులు తదితర అంశాలు పరిష్కరించుకోవాలని తెలిపారు.

పంగులూరు : మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామంలో గురువారం జరిగిన రెవెన్యూ గ్రామ సభలో 38అర్జీలు వచ్చినట్లు తహశీల్దారు పి సింగారావు తెలిపారు. కొంత మందిని జాయింట్ చేసి పుస్తకాలు ఇచ్చారని, వారిని విడగొట్టి ఎవరికి వారిని విడదీసి ఆన్లైన్ చేయాలని నాలుగు అర్జీలు, భూమి విస్తీర్ణంలో వ్యత్యాసాలు ఉన్నాయని 24అర్జీలు, పేర్లలో మార్పు పడ్డాయని, వాటిని మార్చాలని ఆరు అర్జీలు, పేర్లు తప్పు పడ్డాయని రెండు అర్జీలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎనికపాటి కళ్యాణి, మండల సర్వే ఎం సురేష్, నాయకులు శ్రీనివాసరావు, పూనాటి రామాంజనేయులు పాల్గొన్నారు.

వేమూరు : మండలంలోని బలిజేపల్లిలో గురువారం గ్రామసభ నిర్వహించారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో బలిజేపల్లి రెండవదని తెలిపారు. గ్రామంలో ఈ సర్వే ద్వారా ఎదురైన సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువస్తే తక్షణ పరిష్కారం లభిస్తుందని తహశీల్దారు సుశీల తెలిపారు.

నగరం : మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామసభలు నిర్వహించి భూమి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తహశీల్దారు జి నాంచారయ్య అన్నారు. స్థానిక సచివాలయంలో నిర్వహించిన గ్రామ సభను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూమి సమస్యలు తమ దృష్టికి అర్జీల రూపంలో తీసుకురా వాలని విజ్ఞప్తి చేశారు. సభలో 40 అర్జీలు వచ్చాయని తెలిపారు. నగరం సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ, డిటి సత్యనారాయణ, సర్వేర్లు, విఆర్ఒలు, తెలుగుదేశం నాయకులు లూకా గుడారంకయ్య పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని గర్నెపూడిలో భూముల రీ సర్వే సమస్యలపై గురువారం గ్రామ సభ నిర్వహించారు. సభలో బాపట్ల ఆర్‌డిఒ గ్లోరియ మాట్లాడారు. భూముల కొలతలు, పేర్లు తప్పులు తదితర సమస్యలపై రాతపూర్వకంగా అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామ సభలో 46వినతులు అందినట్లు తెలిపారు.



రెవెన్యూ సదస్సులో పంగులూరు తహశీల్దారు సింగారావు

సైబర్ నేరాలపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వివిధ రూపాల్లో ప్రజలను మోసం చేస్తున్న సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ శివయ్య తెలిపారు. స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాల్లో 'సైబర్ నేరాలు నియంత్రణపై యువత పాత్ర' అనే అంశంపై విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వ హించారు. ఈ పోటీలను ఎస్ఐ శివయ్య దగ్గరుండి పర్య వేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మహిళలపై అఘాయిత్యాలు, దాడులు పెరిగిపోయా యని అన్నారు. వీటి నుండి మహిళలకు రక్షణ కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలపై జరుగుతున్న మోసాలు, దాడు లపై అవగాహన కలిగిస్తున్నామని అన్నారు. అమాయక ప్రజలను మాయమాటలతో నమ్మబలికి వారిని మోసగి స్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. యువ త అప్రమత్తంగా ఉండి వీటి నియంత్రణకు తీసుకు వచ్చిన చర్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నా రు. హెచ్ఎం సి రామ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రేషన్ అక్రమార్కులపై పిడి యాక్టు

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని సక్రమంగా ప్రజలకు అందించాలని, అక్రమ రవాణాకు పాల్పడితే పిడి యాక్ట్ తప్పదని సివిల్ సప్లై అధికారి అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో రేషన్ డీలర్లతో తహశీల్దారు గోపి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెలలో కార్డుదారులకు బియ్యం, పంచదార, కందిపప్పు సరఫరా అవుతాయని తెలిపారు. కార్డుదారులు అందరికీ మూడు సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. సరుకుల పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. అక్రమ రవాణా చేసినట్లయితే పీడీ యాక్ట్ కేసులు పెడతామని హెచ్చరించారు.



పర్చూరులో ర్యాలి నిర్వహిస్తున్న రోటరీ ప్రతినిధులు

పోలియో అవగాహన ర్యాలి

ప్రజాశక్తి - పర్చూరు

ప్రపంచ పోలియో నిర్మూలన దినోత్సవం సందర్భంగా బాలికోన్నత పాఠశాల విద్యార్థులతో బొమ్మల సెంటర్ వరకు రోటరీ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహిం చారు. మానవహారంగా ఏర్పడి పోలియో నిర్మూలనే రోటరీ లక్ష్యమని తెలిపారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్, సహాయ గవర్నర్ తేళ్ల రమేష్ చంద్ర, కార్య దర్శి కోమటి ఆంజనేయులు, భవనం రాజగోపాల రెడ్డి, కోట హరిప్రసాద్, కారుమూడి సుబ్బారెడ్డి, నాగభైరు శ్రీనివాసరావు, పాబోలు ఉదయభాస్కర్, పాబోలు వెంక న్న, పోలిశెట్టి చంద్రశేఖర్, రావి వరలక్ష్మి పాల్గొన్నారు.

అద్దంకి : ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ కార్యాలయం నుండి అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలియోపై చిత్రలేఖన పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలియో నిర్మూలనలో రోటరీ విశేష కృషి చేస్తుందని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య పేర్కొ న్నారు. రోటరీ సెక్రటరీ చుండూరి మురళీసుధాకరరావు, మలాది శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్‌రఫీ, డాక్టర్ దేవ పాలన, జ్యోతి చంద్రమౌళి, సందిరెడ్డి శ్రీనివాసరావు, నరసింహారావు, కాకర్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరి బాబురావు, కొల్లిపర నాగయ్య, పసుపులేటి ఆంజనే యులు, కొల్లా భువనేశ్వరి, చామర్తి గురుశేఖర్ పాల్గొన్నారు.

చీరాల : ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ గ్రౌండులో పోలియో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోటరీ ఆధ్వర్యంలో అక్కయపాలెం జెడ్‌పి హైస్కూలులో పర్యా వరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారు. చందలూరి బాల వెంకటేశ్వరరావు, చీరాల కృష్ణమూర్తి, మామిడాల శ్రీనివాసరావు, జివైె ప్రసాద్, వలివేటి మురళీకృష్ణ, వీరాంజనేయులు, శీరాం రమేష్, వీరాంజనేయులు, ఎవి స్వామి, వెంకటస్వామి, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

కార్గో అభివృద్ధికి బస్సులు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఆర్టీసీ కార్గో అభివృద్ధి చెందాలంటే దూర ప్రాంతాలకు బస్సులు ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ ధనరాజు డిఎంను కోరారు. ఇంకొల్లు నుండి గుంటూరు, విజయవాడకు ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్గోకు దూరప్రాంత బస్సులు లేకపోవడంతో కార్గో ఆదాయం పెరగటం లేదని తెలిపారు. కార్గో ఆదాయం పెరగాలంటే వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన ఇంకొల్లు నుండి నగరాలకు బస్సు సర్వీసులు నడపాలని సూచించారు. ఎక్కువగా వ్యవసాయ ఉత్పత్తులు, వ్యవసాయాధారిత మినీ పరిశ్రమలు ఉన్నాయని, వీటి ద్వారా తయారవుతున్న ఉత్పత్తులు ఇతర ప్రాంతాలకు ఎక్కువగా రవాణా జరుగుతూ ఉంటుందని తెలిపారు. దూరప్రాంతాలకు బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. చీరాల నుండి తిమ్మసముద్రం మీదుగా అదనపు బస్సు ఇంకొల్లుకు నడపాలని ప్రయాణికులు కోరారు.



కండక్టర్ల చార్జులు పరిశీలిస్తున్న చీరాల డిఎం శ్యామల

సమస్యలు పరిశీలించి ఉన్నతాధికారులకు తెలియజేసి బస్సులు ఏర్పాటు చేస్తామని డిఎం శ్యామల తెలిపారు. కండక్టర్ల చార్జులు పరిశీలించారు. డ్రైవర్ల కెఎంపిఎల్ పుస్తకాలు పరిశీలించారు. ఇంకొల్లు ఆర్టీసీ బస్టాండులో నూతనంగా ఏర్పాటు చేయబోయే సిసి కెమెరాలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రయాణికుల సంఘం మండల అధ్యక్షులు మోహనకృష్ణ, కంట్రోలర్ బాబు పాల్గొన్నారు.

మత్స్యకార సైట్‌లో నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని సింగరకొండ భవనాసి చెరువు వద్దనున్న గంగమ్మ గుడి వద్ద శ్రీ ఆంజనేయ ఫిషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులకు నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ ఫామ్ గురించి అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ మత్స్యరంగంతో అనుసంధానమైన మత్స్యకారులు, చేపల చెరువుల రైతులు, చెరువుల వద్ద ఉండే కూలీలు, మత్స్య రవాణాలో ఉండే డ్రైవర్లు, క్లీనర్లు వంటి వారెవరైనా సరే నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ ఫార్మ్ సైట్‌లో తమ ఆధార్ నంబరు, బ్యాంక్ ఖాతా, ఫోన్ నంబరు వంటి వివరాలతో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మత్స్య సహాయకులు బాలకృష్ణ, అంకమ్మరావు పాల్గొన్నారు.

నిజాంపట్నం : మండలంలోని కొత్తపాలెం పంచాయితీ గొంది సముద్రం ఫిష్ ల్యాండింగ్ సెంటర్ వద్ద నిజాం పట్నం మత్స్యశాఖ ఎఫ్‌డిఒ పి సాయి సందీప్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. పిఎంఎంఎస్‌వై పథకంలోని సిఆర్‌సిఎఫ్‌వి క్రింద మత్స్యకార గ్రామానికి రూ.2కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని తెలి పారు. తీరప్రాంతాల్లో పడవలు నిలుపుకునేందుకు జెట్టీ, 3ఫేస్ విద్యుత్తు, రోడ్లు, ఫిష్ డ్రై ప్లాట్ఫారం, అగ్నిమాపక సామాగ్రి, ప్రథమ చికిత్స కిట్స్ వంటివి ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు, టిడిపి నాయకులు దండుప్రోలు వెంకటేశ్వరరావు (డివిఆర్), కొక్కిలిగడ్డ వాసుదేవరరావు, మోక సాయి బాబు, దండుప్రోలు నాగేశ్వరరావు, కె భిక్షాలు, ఎం సముద్రాలు, మత్స్యకార సంఘం సహాయకులు, మత్స్య సహాయకులు, సాగరమిత్రులు పాల్గొన్నారు.

ఎల్ఐసి ఏజెంట్ల మనుగడకు అవరోధాలు

లియాఫీ జనరల్ సెక్రటరీ భీమిశెట్టి మార్కండేయులు ఆందోళన

ప్రజాశక్తి - రేపల్లె

ఎల్ఐసిలో ఏజెంట్లుగా చేరి సంస్థ అభివృద్ధి, కుటుంబ పోషణ కోసం ఎల్ఐసి ఏజెంట్లుగా కొనసాగుతున్న లక్షలాది మంది ఏజెంట్ల మనుగడకు యాజమాన్యం అడుగడుగునా అవరోధాలు సృష్టిస్తుందని లియాఫీ జాతీయ సెక్రెటరీ భీమిశెట్టి మార్కండేయులు ఆరోపించారు. ఎల్ఐసిని ప్రైవేటు సంస్థలకు ధారా దత్తం చేయటానికి నక్క జిత్తుల పన్నాగం పన్నుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాలులో ఏజెంట్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎల్ఐసిని కాపాడుకోవడానికి ఏజెంట్లు కృషి చేస్తుంటే యాజమాన్యం ఏజెంట్లకు ఉన్న కమీషన్‌ను తగ్గిస్తుందని అన్నారు. పాలసీదారులకు అందించవలసిన బోనసులు తగ్గిస్తుందని తెలిపారు. ఉన్న పాలసీలను రద్దు చేస్తూ, కొత్త పాలసీలపై అదనమైన ప్రీమియం, సమీప్షన్ పెంచడం అన్యాయం అన్నారు. దీంతో దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్లు తమ వ్యాపారాలు నిలుపుదల చేయటంతో భీమా రంగం కుదేలవుతుందని అన్నారు. భారతదేశం మొత్తం లియాఫీగానే ఉంటూ ఏజెంట్ల సమస్యలపై యాజమాన్యంతో చర్చలు జరుగుతున్నాయని అన్నారు. ఏజెంట్ల భద్రత కోసం లియాఫీ రూ.12లక్షల నుండి రూ.15లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ గలిగామని అన్నారు. రూ.2లక్షల నుండి రూ.5లక్షల వరకు గ్రాట్యుటీ పెంచగలిగామని అన్నారు. ఏజెంట్లకు జరుగుతున్న అన్యాయాలను దేశంలోని వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ సభ్యులకు వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా నాగళ్ళ సాంబశివరావు, సిహెచ్ భానుప్రసాద్, ప్రెసిడెంట్ దబ్బకూటి బసవరాజు, కార్యదర్శిగా ఎం రాంబాబు, ట్రెజరర్ టిడిఎల్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఐ చిరంజీవి, ఎన్ జగన్నాధరావు ఎస్ పద్మావతి, జాయింట్ సెక్రెటరీ కె వీర్రాజు, ఉపేంద్ర, ఆర్గనైజర్ సెక్రెటరీ పివి సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. సమావేశానికి లియాఫీ బ్రాంచి ప్రెసిడెంట్ దబ్బకూటి బసవరాజు అధ్యక్షత వహించారు. ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ జి ఉమామహేశ్వరరావు, లియాఫీ మచిలీపట్నం డివిజనల్ కౌన్సిల్ ప్రెసిడెంట్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లరావు, జోనల్ వైస్ ప్రెసిడెంట్, లియాఫీ సౌత్ సెంట్రల్ జోన్ ఎస్ రాంబాబు, లియాఫీ మచిలీపట్నం సెక్రెటరీ ఎ రవీంద్రరెడ్డి, ట్రెజరర్ పి జగన్నాథం, ఎం రామచంద్రరావు, ఎస్ బాల్‌రెడ్డి, నన్నాల రఘు, కళ్ళం శ్రీనివాసరెడ్డి, ఎ సురేందరరెడ్డి, జి వెంకటేశ్వర్లరావు, సిహెచ్ భాను ప్రసాద్, చిల్లా ప్రకాశం, ఎం రామ్ బాబు, ఎల్ఐసి రేపల్లె బ్రాంచ్ ఎబిఎం కెఎస్‌విడి ప్రసాద్, ఐసిఈయు ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి శ్రీనివాసరావు, ఐసిఈయు సెక్రెటరీ కట్ట ఏడుకొండలు, డెవలప్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎఎస్ఆర్ ప్రసాద్, ఎంప్లాయిస్ అసోసియేషన్ మాజీ సెక్రెటరీ కోసపురెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం సీనియర్ ఏజెంట్లను దుశ్శాలువాలు, పూలమాలతో సన్మానించారు.



మాట్లాడుతున్న భీమిశెట్టి మార్కండేయులు



దివ్యాంగ బాలునికి జంపింగ్ వాల్‌పై శిక్షణ ఇస్తున్న దృశ్యం

దివ్యాంగుల ఎదుగుదలకు కృషి

ప్రజాశక్తి - పంగులూరు

దివ్యాంగుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు దాతల సహకారంతో దివ్యాంగ బాల బాలికల ఎదుగుదలకు ఆర్థీలు కృషి చేయాలని ఎంఇఒ జి వీరాంజనేయులు కోరారు. స్థానిక విద్యావనరుల కేంద్రానికి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దేవరపల్లి శ్రీధర్ బాబు, ఇందిరా ప్రియదర్శిని దంపతులు దివ్యాంగ బాల, బాలికల శారీరక వ్యాయామం కోసం రూ.15వేల విలువ చేసే జంపింగ్ వాల్‌ను గురువారం బహుకరించారు. భవిత కేంద్రంలో శిక్షణ పొందుతున్న ముగ్గురు దివ్యాంగ విద్యార్థులు టి శ్రీను, రాజ్యలక్ష్మి కుటుంబానికి నెలకు సరిపడే బియ్యం, కందిపప్పు, వంటనూనె, కూరగాయలు అందజేశారు. కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. కేంద్రం పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఫిజియోథెరపిస్ట్ ఇందిరా ప్రియదర్శిని, హెచ్ఎం బి లలిత కుమారి, మాధవి, ఉన్నత పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులు భాస్కరమూర్తి, ఐఈడిఆర్ పి యోహాను, టి అరుణ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పిఎం ఆవాస్ యోజన సర్వే

ప్రజాశక్తి - చెరుకుపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని పేదల కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతన పథకాన్ని ప్రారంభించినట్లు ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందడానికి లబ్ధిదారులను గుర్తించేందుకు ఆవాస్ యాప్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒరిస్సా రాష్ట్రంలో ప్రారంభించినట్లు తెలిపారు. మన ప్రాంతంలో లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామాల్లో ఆవాస్ సర్వేయర్లుగా ఆయా గ్రామ పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ పథకం ద్వారా రానున్న ఐదేళ్లలో రెండు కోట్ల మంది ఇల్లు లేని పేదలకు ఒక్కొక్క ఇంటికి రూ.1.80లక్షలు అందజేయనున్నట్లు తెలిపారు. నవంబర్ 30లోగా సర్వే నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను గుర్తిస్తున్నట్లు తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి వేటపాలెం

మండలంలోని దేశాయిపేట పంచాయతీ రామానగర్ గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న శిబిరంపై గురువారం పోలీసులు దాడి చేశారు. నిందితుల వద్ద నుండి రూ.2100 నగదును స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఐ

ఐటిఐలో ప్రవేశానికి 28న కౌన్సెలింగ్

ప్రజాశక్తి - నిజాంపట్నం

స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాల్లో నాలుగో కౌన్సెలింగ్ అనంతరం ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు ఆసక్తి గల విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుధాకరబాబు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 27లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే 28న కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని పూర్తి వివరాలకు కార్యాలయంలో పనివేళల్లో లేదా సెల్ 9849479424లో సంప్రదించాలని కోరారు.

దరఖాస్తులకు చివరి గడువు

ప్రజాశక్తి - బాపట్ల

ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 25 చివరి తేదీ అని జిల్లా అధికారి జె రాజాదిబోరా తెలిపారు. ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ పరీక్షకు భోజన వసతి సౌకర్యాలతో శిక్షణ ఇస్తారని తెలిపారు. దరఖాస్తులను http://jnanabhumi.ap.gov.in ఆన్ లైన్ ద్వారా పంపుకోవాలని తెలిపారు.

అర్జెంటీనా నుండి ఐలవరంకు జపాన్ లెటర్స్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు దక్షిణ అమెరికాలోని అర్జెంటీనా దేశ రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో రెండు ప్రైవేటు పాఠశాలలైన బ్యాడ్ రియల్ స్కూల్ ఆఫ్ ఇంగ్లీష్, ఎస్కూలా మున్సిపల్ డిఫెస్కా పాఠశాలల నుండి ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం పెన్‌పాల్ లెటర్స్ అందాయి. అక్కడ చదువుతున్న 30మంది విద్యార్థులు, ఉపాధ్యాయురాలు సోలిడాడ్ ఆధ్వర్యంలో ఈ లెటర్లు అందినట్లు ఐలవరం ఆంగ్ల ఉపాధ్యాయులు పచ్చారు హరికృష్ణ తెలిపారు. ఈ ఉత్తర, ప్రత్యుత్తరాలతోపాటు అక్కడ దేశ కరెన్సీ 'పెసో' ను అందజేశారు. వీటిని పాఠశాల హెచ్ఎం మాచర్ల మోహనరావు విద్యార్థులకు అందించి ఆవిష్కరించారు. ఎలాంటి పేన్పాల్ ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల బాషా పట్ల నైపుణ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు బద్రీనాథ్, తాండవ కృష్ణ, ఫిజిక్స్ ఉపాధ్యాయులు కిషోర్ పాల్గొన్నారు.



పెన్‌పాల్ లెటర్స్ చూపిస్తున్న ఐలవరం విద్యార్థులు

టైక్వాండో విజేతలకు అభినందన

ప్రజాశక్తి - వేటపాలెం

ఇటీవల కాకినాడ జెఎన్‌టియు యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన టైక్వాండో పోటీల్లో పతకాలు సాధించినట్లు సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు గురువారం తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ అక్టోబర్ 22న తమ కాలేజీలో యూనివర్సిటీ స్థాయి ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్, సెలక్షన్ ట్రైల్స్ నిర్వహించినట్లు తెలిపారు. యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాల నుంచి 50మందికిపైగా విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. వీరిలో తమ విద్యార్థులు ఆరుగురు స్వర్ణ పతకాలు, ఒక వెండి పతకం సాధించారన్నారు. కళాశాల పిడి అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమెన్ క్యాటగిరిలో 53కేజీల విభాగంలో తమ విద్యార్థి పి శ్రీలేఖ బంగారు పతకం సాధించగా జెఎన్‌టియుకె విద్యార్థి పద్మప్రియ రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. 46కేజీల విభాగంలో రైస్ కళాశాల విద్యార్థి శ్యామలి బంగారు, జెఎన్టియుకె విద్యార్థులు శ్రీసత్య రెండవ స్థానం, ఈశ్వరి, పావని మూడో స్థానంలో నిలిచారని తెలిపారు. 49కేజీల్లో చైతన్య కళాశాల విద్యార్థి కె దేవకి ప్రథమ, ఎంవిఆర్ కళాశాల విద్యార్థిని హరి చైతన్య 2వ స్థానం, 57కిలోల్లో సెంటెన్స్ విద్యార్థి పి బాలురేఖ ప్రథమ, జెఎన్టియుకె విద్యార్థి నాగలక్ష్మి రెండో స్థానం, 73కేజీల్లో వి వినీత, 62కేజీల్లో వి పవిత్ర బంగారు పతకాలు సాధించారని తెలిపారు. 74కేజీల్లో జెఎన్టియుకె విద్యార్థి ఎస్ శంకరరావు బంగారు పతకాన్ని సాధించగా ఆరికె కళాశాల విద్యార్థి ఎన్ సూర్య గణేష్ రెండవ స్థానంలో నిలిచారని తెలిపారు. 80కేజీల్లో లెనోవా కళాశాల విద్యార్థి చరణ్ బంగారు పతకం, నిమ్రా కళాశాల విద్యార్థి షేక్ మసూద్ 2వ స్థానం, 87 కేజీల్లో తమ విద్యార్థి షేక్ షాహిద్ బంగారు, బిబిసి కళాశాల విద్యార్థి దుర్గా అభినయ్ రెండో స్థానంలో నిలిచాడని తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న వనమ రామకృష్ణరావు

స్వర్ణమ్మ దేవాలయంలో చోరీ

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని స్వర్ణ గ్రామంలో ఉన్న స్వర్ణమ్మ దేవాలయంలో గురువారం అర్ధరాత్రి దొంగలు హుండి పగలగొట్టి నగదు అపహరించిన సంఘటన జరిగింది. తెల్లవారు జామున స్థానికులు గమనించి దేవాలయ తలుపులు, హుండి పగలగొట్టి ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వెంకట్రావు ఘటనా స్థలాన్ని గురువారం పరిశీలించారు. దేవస్థాన ఇన్చార్జి ఈఒ చెన్నారెడ్డి వేణుగోపాలరావు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. హుండీలో సుమారు రూ.25వేలకుపైగా నగదు అపహరణకు గురైనట్లు తెలిపారు. దొంగలు నోట్లు మాత్రమే తీసుకొని చిల్లర నాణ్యాలను వదిలేసి పోయారు. ఇదే దేవాలయంలో గతంలో కూడా దొంగతనం జరిగిందని గ్రామస్థులు చెబుతున్నారు.



కాలువలోకి దుసుకెళ్ళిన లారీ

కాలవలోకి దూసుకెళ్లిన లారీ

ప్రజాశక్తి - చీరాల

చేపల లోడుతో ప్రయాణిస్తున్న లారీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి కాలవలోకి దూసుకెళ్లిన ఘటన మండలంలోని తోటవారిపాలెం మలుపు వద్ద జాతీయ రహదారిపై గురువారం జరిగింది. భీమవరం నుండి నెల్లూరుకు చేపల మేతతో వెళ్తున్న లారీ తోటవారిపాలెం వద్ద జాతీయ రహదారిలో ప్రమాదవశాత్తు ప్రక్కనే ఉన్న కాలువలోకి దుసుకెళ్ళింది. అయితే ఆ సమయంలో రోడ్డుపై ఎవరు లేకపోవటంతో పెద్ద ప్రమాదం తప్పింది. లారి ఒక్కసారిగా స్టీరింగ్ చెడిపోవడంతో వేగాను అదుపుచేయలేక లారీ కాలువలోకి వెళ్ళిందని లారీ డ్రైవర్ ఇమ్రాన్ అంటున్నారు. ఈపూరుపాలెం ఎస్ఐ శివకుమార్ సంఘటన స్థలంకు చేరుకొని వివరాలు సేకరించారు.



పరిశీలిస్తున్న తూనికల కొలతల ఇన్స్‌పెక్టర్ నాగేశ్వరరావు

తూకాల్లో మోసం చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - వేదరమెట్ల

దుకాణ యజమానులు తూనికల విషయంలో మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చీరాల తూనికల కొలతల శాఖ ఇన్స్‌పెక్టర్ కె నాగేశ్వరరావు హెచ్చరించారు. దుకాణాల్లో ఎలక్ట్రిక్ కాటా మిషన్లను ఆయన గురువారం తనిఖీ చేశారు. రైస్ బ్యాగుల బరువును పరిశీలించారు. ముద్ర లేని ఐదు కాటాలను గుర్తించామని తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బియ్యం బరువు సక్రమంగానే ఉన్నట్లు గుర్తించామని తెలిపారు.

లారీ ఢీకొని పెయింటర్ మృతి

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని రామకోటి పేటలో నివాసం ఉంటున్న గుర్రం శ్రీనివాసరావు (45) గురువారం ఉదయం 11గంటల సమయంలో పెద్ద కూరగాయల మార్కెట్ వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో వేగంగా వెళుతున్న లారీ ఢీకొట్ట డంతో అక్కడికక్కడే మృతి చెంది నట్లు ఎస్‌హెచ్ఓ మల్లికార్జునరావు తెలిపారు. పల్లికోన గ్రామానికి చెందిన మృతుడు కొంత కాలంగా రేపల్లెలో పెయింటింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు.

డిగ్రీ పరీక్షలు వాయిదా వేయాలి

ఎకెయు విసికి ఎస్‌ఎఫ్‌ఐ నేతల వినతి

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రకేశరి యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ పరీక్షలను వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కోరారు. ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్. మూర్తిని గురువారం కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్. వినోద్ మాట్లాడుతూ డిగ్రీ పరీక్షలు నవంబర్ 5 నుంచి నిర్వహించనున్నట్లు టైంటేబుల్ ఇచ్చారని, వీటిని 15 నుంచి నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అత్యధిక శాతం మంది కాంట్రాక్ట్, గెస్ట్‌ఫ్యాకల్టీ అధ్యాపకులు మాత్రమే ఉన్నారని. వీరిని కొనసాగిస్తూ ఇవ్వాల్సిన ఉత్తర్వుల నెలన్నర క్రితం మాత్రమే వచ్చాయన్నారు. వీరితోపాటు ఎయిడెడ్ అధ్యాపకులను వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోకి బదిలీ చేయటం నెలన్నర క్రితం జరిగింది. దసరా సెలవులతో పాటు 10 రోజులు ఎడతెరిపిలేని వర్షాలు పడుతు న్నందున విద్యార్థులు కళాశాలలకు హాజరు కాలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్.మూర్తి మాట్లాడుతూ ఈ విషయమై పరిశీలన చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. విసిని కలిసి అర్జీ ఇచ్చినవారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కె. విజయ్, ఒంగోలు నగర కార్యదర్శి బండి వీరాస్వామి ఉన్నారు




వినతి పత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నేతలు

కార్మికుల తొలగింపు అన్యాయం

సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫి

ప్రజాశక్తి–మార్కాపురం

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను విధుల నుంచి తొలగించడం అన్యాయమని సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫి వాపోయారు. ఇంజినీరింగ్ విభాగంలో తొలగించిన 21 మంది కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తొలగించిన కార్మికులను విధుల్లో తీసుకోవాలని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 10వ రోజుకు చేరాయి. గురువారం నాటి దీక్షలను రఫి ప్రారంభించి మాట్లాడారు. పది రోజులుగా కార్మికులు నిరసన తెలియజేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. అధికార పార్టీ కనుసన్నల్లో అధికారులు నడుచుకుంటున్నారన్నారు. కార్మికులను తొలగించడం చట్ట వ్యతిరేకమన్నారు. అనుభవం కలిగిన కార్మికులు... అందులోనూ ఆప్కాస్‌లో ఉన్నారన్నారు. మున్సిపల్ అధికారులు నిబంధనలు అతిక్రమించారన్నారు. ఉద్యమం ఉధృతం కాకముందే కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ ప్రభుత్వమని మాటలు చెప్పడం కాదు... చేతల్లో చూపించాలని అన్నారు. రాజకీయ కారణాలు చెప్పి కార్మికులను బలి పశువులు చేయటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కె.సుబ్బరాయుడు, జి.హరి, ఇబ్రహీం, బత్తుల సుబ్బారెడ్డి, పి.శ్రీను, నాగయ్య, సుబ్రహ్మణ్యం, కనకయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డికెఎం .రఫి

రైతులు పంటల బీమా చేయించుకోవాలి

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

2024–25 సంవత్సరం రబీ సీజన్‌లో వరి పంట సాగు చేసిన రైతులు డిసెంబర్ నెలాఖరు లోపు పంటల బీమా చేయించుకోవాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా తెలిపారు. అమరావతి సచివాలయం నుంచి వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఇతర ఉన్నతాధికారులు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ, ఉద్యాన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ పాల్గొన్నారు. జిల్లాల వారీగా పంటలు సాగవుతున్న తీరు, బీమా, తదితర అంశాలపై రాజశేఖర్ సమీక్షించారు. అనంతరం ఆయా అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి పంటకు డిసెంబర్ 31 లోపు, జొన్న, శనగ, మినుము, మొక్కజొన్న, మిరప పంటలకు డిసెంబర్ 15 లోపు ప్రభుత్వం నిర్ణయించిన మేర రైతులు బీమా ప్రీమియం చెల్లించేలా చూడాలన్నారు. పంట రుణాలు తీసుకునే సమయంలోనే ప్రీమియం డబ్బులను బ్యాంకులు మినహాయించుకునేలా రైతులు అంగీకారం తెలపవచ్చన్నారు. రుణాలు తీసుకోని వారు విడిగా కూడా చెల్లించవచ్చని తెలిపారు. బీమా అనేది స్వచ్ఛందమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ గడువు తేదీలపై రైతులకు విస్తత అవగాహన కల్పించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సిపిఒ డి.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, ఉద్యాన శాఖ అధికారులు, లీడ్ బ్యాంకు, పిడిసిసి బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

బాపట్ల జిల్లా : పంటల బీమా పథకానికి రైతుల పేర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పంటల బీమా పథకం అమలు తీరుపై వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ రాజశేఖర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ శాఖ జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో రాష్ట్ర రాజధాని నుంచి వీక్షణ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు హాజరయ్యారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ కలెక్టరేట్‌లో సమావేశమయ్యారు. పంటల బీమా పథకానికి రైతులే ప్రీమియం చెల్లించాలన్నారు. ఈ విషయంపై రైతులకు విస్తతంగా అవగాహన కల్పించాలన్నారు. డిసెంబర్ 15న నాటికి పంటల బీమా నమోదు ప్రక్రియ ముగించాలన్నారు. సిఎస్‌సి సెంటరు లేదా సచివాలయాలకు వచ్చి రైతులు తమ ప్రీమియాన్ని చెల్లించ వచ్చన్నారు. సిసిఆర్‌సి కార్డుదారులకు లబ్ది చేకూర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రచార కార్యక్రమాలు, అవగాహన కార్యక్ర మాలలో టాటా సంస్థ సహకారం ఉంటుందన్నారు. పంటల బీమా పథకానికి రైతులు స్వచ్ఛందంగా ప్రీమియం చెల్లించవచ్చన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకష్ణ, ఉద్యానవన శాఖ ఏడీ జె. జన్నెమ్మ, సిపిఒ శ్రీనివాసరావు, వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు పాల్గొన్నారు.



వీక్షణ సమావేశంలో పాల్గొన్న బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

నేటి నుంచి పశు గణన : జేసీ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో శుక్రవారం నుంచి పశు గణన కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పశు గణనకు సంబంధించిన వాల్‌పోస్టర్లు, బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచన పుస్తకాలను సంయుక్త కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశమంతా 21వ పశు గణన ఈనెల 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలన్నారు. జిల్లాలో 4.80 లక్షల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేశామన్నారు. ప్రతి కుటుంబాన్ని సందర్శించి పశు గణన చేపట్టేందుకు అధికారులు సిబ్బంది అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పశు గణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపు కుడి ఎగువ మూలలో స్టిక్కర్లు అంటించాలన్నారు.పశు గణన ద్వారా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలతోపాటు వివిధ రకాల కోళ్ళు , పక్షులతో సహా 16 రకాల పెంపుడు జంతువులపై జాతుల వారీగా సమాచారాన్ని సేకరిస్తారన్నారు. పశుగణన ప్రక్రియ పశు సంవర్థక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాల రూపకల్పనకు ఉపకరిసస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ బి.వేణుగోపాల్, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వి.శ్రీనివాసరావు, పశు సంవర్థకశాఖ అధికారులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జేసీ ప్రఖర్ జైన్

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఉన్న ఎంజెపిఎపిబిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కందుకూరు టిఆర్ఆర్ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన బాస్కెట్‌బాల్ ఎస్‌జిఎఫ్ఐ అండర్–17, అండర్–14 విభాగాల్లో డి.రసూల్‌బీ, బి.గాయత్రి, టి.గాయత్రి, యు.వెంకటదివ్య ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపల్ ఎస్.సునీత, పిఇటి పి.రమాదేవి తెలిపారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లాలోని మార్టేరులో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొనున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ సునీత, పిఇటి రమాదేవి, ఉపాధ్యాయులు అభినందించారు.



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు